# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 03 ఏప్రిల్ 2025


## ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సారధి సత్య కుమార్

ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :



ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సారధిగా సత్య కుమార్ ముందున్నారని కడపజిల్లా అభివృద్ధి వేదిక గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి, అధ్యక్షులు కపన రమణ, డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి, అడ్వకేట్ శ్రీమతి పద్మజ, ఎం.వి.సుబ్రహ్మణ్యం యాదవ్ మరియు పురప్రముఖులు వైద్య ఆరోగ్యశాఖామాత్యులు వై.సత్యకుమార్ని కలిసి ఆయనను కొనియాడి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా మన జిల్లా పేరును వైయస్సార్ కడప జిల్లాగా పేరు మార్చడంలో వారి చొరవను కొనియాడారు. కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లా వైద్యశాలలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సేవలు చూసి ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు.

## ఫ్రైడే డ్రైడే, వడ దెబ్బ పై ప్రజలకు అవగాహన



మదనపల్లిక్రైమ్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త.

వేసవిలో వడదెబ్బ, మలేరియా వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన అవసరం అని ఆరోగ్య విద్యాధికారి మహమ్మద్ రఫీ, మలేరియా సబ్ యూనిట్ అధికారి ఖలీలూళ్ళాఖాన్ లు అన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖధికారి వారి ఆదేశాల మేరకు మదనపల్లి అర్బన్ పరిధిలోని నీరుగట్టు వారిపల్లి సచివాలయం పరిధిలో ఉన్న గజ్జలకుంట, అప్పారావు వీధి, అప్పారావు తోట లలో ప్రజలకు వడ దెబ్బ, ఫ్రైడే డ్రైడే పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆరోగ్య విద్యాధికారి మహమ్మద్ రఫీ మాట్లాడుతూ వేసవి కాలం ప్రారంభం ఐనందున ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా ప్రజలు వడ దెబ్బకు గురి కాకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. వడ దెబ్బ కు గురి అయితే సకాలంలో ప్రధమ చికిత్స అందక పోతే చనిపోయే ప్రమాదం ఉంద న్నారు. అలాగే వేసవి లో నీటి కొరత వల్ల నీరును నిల్వ ఉంచుకోవడం వల్ల, నిల్వ నీటి పై మూతలు పెట్టక పోవడం వల్ల దోమలు ఎక్కువ అయ్యే అవకాశం ఉందన్నారు. ప్రతీ శుక్రవారం నీరు నిల్వ ఉన్న తోట్టెలు, డ్రమ్ములు కాళీ చేసి ఎండ కు, గాలికి ఆర బెట్టాలి. ఇలా చేయడం వల్ల దోమలు పెట్టిన గుడ్లను, లార్వాలను నిర్మూలన చేయొచ్చు అన్నారు. ప్రతీ గంట కు గ్లాస్ నీరు త్రాగటం, ఓ. ఆర్. ఎస్. పాకెట్స్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు అత్యవసరం ఐతే తప్ప 11గం పైన బయటకు వెళ్ళరాదన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించి, కర పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో సానిటరీ కార్యదర్శులు రెడ్డెప్ప, బాలాజీ, మహమ్మద్ జిలాని, ఆరోగ్య కార్యదర్శులు జగదీశ్వరి, విజయలక్ష్మి, శంకరమ్మ, హేమలత, ఆశా కార్యకర్తలు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రెవిన్యూ అధికారులు పనితీరు మెరుగుపరచుకోవాలి

**జవాబుదారీతనంతో పని చేయాలి... నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు... ఆ ఐదు సమస్యల పై అప్రమత్తంగా ఉండాలి.. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**






రాజంపేట అర్బన్, ఏప్రిల్1 ప్రభాతవార్త :

రెవెన్యూఅధికారులు తమ పనితీరు మెరుగుపరచుకొని, ప్రజల సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు బాధ్యతాయుతంగా, జవాబుదారితనంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. రెవిన్యూలోముఖ్యంగా ఐదు అంశాలకు సంబంధించి దరఖాస్తులు ఎక్కువగా అందాయని ఇందులో రెవిన్యూ రికార్డులలో ఎంట్రీల దిద్దుబాటు, మ్యుటేషన్స్, ల్యాండ్ గ్రాబింగ్, రీ సర్వే అభ్యర్ధనలు, ప్రభుత్వ భూముల ఆక్రమణ లపై ఫిర్యాదులు అందాయన్నారు. వీటిపై అప్రమత్తంగా ఉండడంతో పాటు నిర్లక్ష్యం వద్దని స్పష్టం చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. బుధవారం రాజంపేట బోయనపల్లిలోని అన్నమాచార్య యూనివర్సిటి ఆడిటోరియంలో సబ్ కలెక్టర్ నైదియాదేవి ఆధ్వర్యంలో రాజంపేట డివిజన్ పరిధిలోని తహశీల్దార్లు, డీటిలు, ఆర్ఐలు, మండల సర్వేయర్లు, ఆర్ఎస్డిటిలు, విఆర్ఓ, విఆర్ఏలతో రెవెన్యూ అంశాలు, వివిధ చట్టాలపై డివిజన్ స్థాయి 2వ రెవెన్యూ అధికారుల ఒకరోజు శిక్షణా కార్యక్రమం(వర్క్ షాప్) జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పిజిఆర్ఎస్ పిర్యాదులు, రీ సర్వే ప్రగతి, మంజూరైన పొసెషన్ సర్టిఫికెట్ల రీవెరిఫికేషన్ పురోగతి, హౌస్ సైట్స్ రీవెరిఫికేషన్ పురోగతి, పెండింగ్లో ఉన్న భూమి అన్యాక్రాంతం, భూ సేకరణ, కోర్టు కేసులు, నివాస యూనిట్ల ద్వారా అభ్యంతరం లేని ప్రభుత్వ భూమిపై ఆక్రమణల క్రమబద్ధీకరణ, అసైన్మెంట్ భూములు కేటాయింపు తదితర రెవెన్యూ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమావేశంలో అవగాహన కల్పించారు. అలాగే క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలలో తీసుకోవాల్సిన చర్యలపై సర్వేయర్లు, ఆర్ఎస్డిటిలు, విఆర్ఓ, విఆర్ఏలు వెలిబుచ్చిన సందేహాలకు అనుమాన నివృత్తి చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రెవిన్యూ అధికారులు. పనితీరులో ప్రమాణాలు పెంచుకోవాలన్నారు. ప్రజలతో కలిసి మెలిసి మమేకం కావాలని, చట్ట ప్రకారం మార్గదర్శకాలు మేరకు పని చేయాలని సూచించారు. వ్యవస్థలో లోపాలు సరిదిద్దుకొని ముందుకు వెళ్లగలిగినప్పుడే శాఖకు మంచి పేరు వస్తుందని అన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా అందిన దరఖాస్తులను నాణ్యతగా పరిష్కరించాలన్నారు. ఇందులో భాగంగా డివిజన్ కు సంబంధించి మొత్తంగా 7229 ఫిర్యాదులు అందగా ఇప్పటివరకు 6982 సమస్యలను పరిష్కరించారని కేవలం 247 ఫిర్యాదులు పెండింగ్లో ఉన్నాయన్నారు. వీటిని కూడా నిర్ణీతకాల పరిమితి లోపు నాణ్యతగా పరిష్కరించాలని సూచించారు. ముఖ్యంగా ఐదు అంశాలకు సంబంధించి దరఖాస్తులు ఎక్కువగా అందాయని ఇందులో రెవిన్యూ రికార్డులలో ఎంట్రీల దిద్దుబాటు, మ్యుటేషన్స్, ల్యాండ్ గ్రాబింగ్, రీ సర్వే అభ్యర్థనలు, ప్రభుత్వ భూముల ఆక్రమణ లపై ఫిర్యాదులు అందాయన్నారు. రెవెన్యూ సదస్సులలో అందిన 4182 దరఖాస్తులను పూర్తిగా పరిష్కరించారన్నారు. పిజిఆర్ఎస్, రెవెన్యూ మరియు రీ సర్వే దరఖాస్తుల సమస్యల పరిష్కారంలో జిల్లాలో రాజంపేట డివిజన్ ప్రథమ స్థానంలో ఉందని ఇందుకు చొరవ చూపిన సబ్ కలెక్టర్, తాసిల్దారులు ఇతర అధికారులందరినీ అభినందిస్తున్నామన్నారు. సమస్యల పరిష్కారంలో తీవ్ర జాప్యం చేయడం, నిర్లక్ష్యం వహిస్తే మాత్రం చర్యలు తప్పవని హెచ్చరించారు. భూముల అంశంలో నిబంధనలను దృష్టిలో ఉంచుకొని క్షేత్రస్థాయిలో పారదర్శకంగా విచారణ చేసి చట్ట ప్రకారం పరిష్కరించాలని తెలిపారు. మండలాలలో ప్రభుత్వ భూములకు తగిన రక్షణ కల్పించాలన్నారు. కోర్టు కేసులలో ఎప్పటికప్పుడు కౌంటర్లు దాఖలు చేయాలన్నారు. గ్రామాలలో రీ సర్వే చేయాల్సి వచ్చినప్పుడు వీఆర్వో, వీఆర్ఏలు సమన్వయంగా పనిచేయాలన్నారు. వీరి పనితీరును తాసిల్దార్ మరియు మండల సర్వేయర్లు ఏ రోజు కా రోజు తగిన పర్యవేక్షణ చేయాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ మాట్లాడుతూ రెవిన్యూ అంశాలలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను బాధ్యతాయుతంగా పూర్తి చేయాలన్నారు. హౌసింగ్కు సంబంధించి పొజిషన్ సర్టిఫికెట్ల జారీలో నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. సర్వేకు సంబంధించి గ్రౌండ్ ట్రూథింగ్, పిఓటి లలో లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నైదియాదేవి మాట్లాడుతూ... రెవిన్యూ సిబ్బంది అందరూ కలిసికట్టుగా పనిచేసినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించగలుగుతామన్నారు. రెవెన్యూ అంశాలలో పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని, గ్రామాల్లో తమ పరిధిలో లేని సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్వే శాఖ ఏడి భరత్ కుమార్, హౌసింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవ్యవస్థ మహోన్నతమైంది

**న్యాయవాద వృత్తి పవిత్రమైంది**

**టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజు**



జగన్మోహన్ రాజును సన్మానిస్తున్న న్యాయవాదులు

రాజంపేట అర్బన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

సామాన్యులకు న్యాయం జరిగేలా న్యాయవాదులు కృషి చేయాలని, న్యాయ వ్యవస్థ మహోన్నతమైందని, అలాంటి వ్యవస్థలో న్యాయవాద వృత్తి పవిత్రమైందని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. బుధవారం రాజంపేట కోర్టు ఆవరణంలో నూతనంగా ఎన్నికైన బార్ కౌన్సిల్ అధ్యక్షుడు హనుమంతు నాయుడు ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో ఉన్నతమైన న్యాయవ్యవస్థలో ఎన్నో కేసులు పరిష్కరించిన గొప్ప న్యాయవాదులు ఉన్నారని పేర్కొన్నారు .అందులో కేసుల్లో ఇరుక్కున్న అమాయకులు, తప్పు చేసిన వారు కూడా కోర్టుల చుట్టూ తిరుగుతుంటారని, అయితే సామాన్యులకు అండగా నిలబడి ధర్మం వైపు నిలబడి ప్రతి న్యాయవాది న్యాయవ్యవస్థ గౌరవాన్ని నిలబెట్టాలన్నారు. అలాగే సామాన్యునికి బార్ కౌన్సిల్ కూడా అండగా నిలిస్తే ఎటువంటి ఆటుపోట్లనైనా సామాన్యులు ఎదుర్కొనే అవకాశం ఉంటుందని అన్నారు. చాలామంది న్యాయం కోసం కోర్టు మెట్లు ఎక్కుతారని, అటువంటి వారికి న్యాయం అందేలా న్యాయవాదులు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కొండూరు శరత్ కుమార్ రాజు, కేవస్ నరసింహారెడ్డి, సుదర్శన్ రెడ్డి, ఎస్ నాసరుద్దీన్, బండారు సులోచన, జాఫర్ భాషా, పి.సురేష్ కుమార్ తో పాటు న్యాయవాదులు పాల్గొన్నారు. అనంతరం జగన్మోహన్ రాజును న్యాయవాదులు ఘనంగా సన్మానించారు. సందర్భంగా పలు సమస్యలను పరిష్కరించాలని న్యాయవాదులు జగన్మోహన్ రాజును కోరారు.

# సంపదను సృష్టించడం నాయకుడి లక్షణం..





కడప, ఏప్రిల్ 2 : ప్రభాతవార్త

సంపదను సృష్టించడం నాయకుడి ప్రధాన లక్ష్యం అని, ఉన్నవూరు, సొంత ప్రాంతాన్ని చక్కబెడితే.. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసినట్లే అని.. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ అభివర్ణించారు. బుధవారం ప్రొద్దుటూరు మండలం కానపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవన సముదాయ ప్రారంభోత్సవానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో ముందుగా గ్రామ సచివాలయ భవనానికి జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి ప్రారంభోత్సవం చేయగా, భారత్ నిర్మాణ్ సేవా కేంద్రం, గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవనాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డితో కలిసి మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రారంభించారు. అనంతరం రైతు సేవా కేంద్రాన్ని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు.

ఈ సచివాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ పల్లెసీమల ప్రగతికి గ్రామ సచివాలయాలే ఆయువు పట్టు అని తెలుపుతూ సంపదను సృష్టించడం నాయకుడి ప్రధాన లక్ష్యం అన్నారు. అదే నిజాన్ని నమ్మిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచంలో 11వ స్థానంలో ఉన్న దేశ ఆర్థిక స్థితిని ప్రస్తుతం 4వ స్థానంలోకి తీసుకురావడం జరిగిందన్నారు. అదే బాటలో నడుస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పి4 విధానం ద్వారా.. రాష్ట్రంలో పేదరిక నిర్మూలన కోసం ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, పారిశ్రామికవేత్తల సమన్వయ సహకారంతో ముందుకు సాగుతున్నారన్నారు. రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించిన రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సహకారంతో ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజల ఇంటి ముంగిటే గ్రామీణ ఆరోగ్య కేంద్రాల ద్వారా అన్ని రకాల విస్తృతమైన వైద్య సేవలు అందుతున్నాయన్నారు. కేంద్ర ఆర్థిక సంఘం సహకారంతో వైద్య రంగంలో రాష్ట్ర ప్రభుత్వం వినూత్నమైన మార్పులను తీసుకొచ్చిందన్నారు. సేవలను మరింత విస్తృతం చేస్తూ.. ప్రజలకు ఆరోగ్య భద్రతను కల్పిస్తోందన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పరంగా తన వంతు సహకారాన్ని అందించడంలో ఎప్పుడూ ముందుంటామన్నారు.

రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మకమైన, సంపన్నమైన పట్టణంగా ప్రొద్దుటూరు అభివృద్ధి చెందుతోందన్నారు. అలాంటి ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ప్రజలకు అన్ని రకాల ప్రభుత్వ సంక్షేమ పథకాలను సంతృప్తికరంగా అందిస్తోందన్నారు. పేదరిక నిర్మూలనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పి4 విధానం ద్వారా.. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ఇంకనూ పేదలుగా మిగిలి ఉన్న కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం ప్రతి ఒక్క ప్రజాప్రతినిధి, అధికారి, ఆర్థిక సంపన్నులు తమవంతు బాధ్యతను తీసుకోవాలన్నారు. సమాజంలోని ఉన్నత స్థాయి వ్యక్తులు ఎంతో కొంత శక్తి సామర్థ్యాలను అవసరమున్న మేరకు ఇతరులకు అనుసంధానం చేసి పీ 4 విధానాన్ని సఫలీకృతం చేయాలన్నారు. విద్య ఆరోగ్య ఆర్థిక జీవనోపాధిలో వృద్ధి సాధించి పేదరికం నిర్మూలించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో ప్రొద్దుటూరు నియోజకవర్గం ముందంజలో నడుస్తోందని చెప్పడానికి గర్విస్తున్నామన్నారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలను నియోజకవర్గంలో అర్హులైన ప్రతిఒక్కరికీ అందేలా గ్రామ సచివాలయ సిబ్బంది క్షేత్ర స్థాయిలో పని చేయాలన్నారు.

జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ సచివాలయాలు రాష్ట్రాభివృద్ధికి ప్రమాణికాలుగా నిలిచాయన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామ సచివాలయం, రైతు సేవా కేంద్రం, గ్రామీణ ఆరోగ్య కేంద్రాల ద్వారా ఒకే ప్రాంగణంలో గ్రామీణ ప్రజలకు అన్ని రకాల సేవలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలోనే అత్యంత అధునాతన వసతులతో.. ఒకే ప్రాంగణంలో గ్రామ సచివాలయం, రైతు సేవా కేంద్రం, గ్రామీణ ఆరోగ్య కేంద్రాల భవనాలను ప్రభుత్వ నిధులతో నిర్మించి, ప్రస్తుతం ప్రారంభానికి నోచుకోవడం హర్షించదగ్గ విషయం అన్నారు.

ప్రజల వద్దకే పాలనను తీసుకువచ్చే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని గ్రామ పంచాయతీల్లో నిర్వహిస్తున్న గ్రామ సచివాలయ భవనాలు ప్రభుత్వ ప్రజా సేవలకు ప్రమాణికాలుగా సచివాలయ భవనాలు నిలిచాయని చెప్పుకోవడం గర్వించదగ్గ విషయం అన్నారు. స్వర్ణాంధ్ర 2047 లో భాగంగా పబ్లిక్, ప్రజలు, దాతలు పార్టనర్షిప్ తో అట్టడుగునున్న 20 శాతం పేదలను, అత్యున్నతంగా వున్న 10 శాతం సంపన్నుల ద్వారా అభివృద్ధి చేయడం పి4 కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. వచ్చే ఐదేళ్లలో రాష్ట్రంలో పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం "జీరో పావర్టీ పి4 పాలసీ" అమలుకు కృషి చేస్తోందన్నారు. వెనుకబడిన కుటుంబాలను అభివృద్ధి చేసేందుకు ఈ పి4 పాలసీ ఎంతో ఉపయుక్తం ఆవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ సమాజానికి ఎంతో కొంత మేలు చేయాలనే భావనతో, ఏదో విధంగా సహాయ సహకారాలు అందించి పేద కుటుంబాలను అభివృద్ధి వైపు నడిపించాలని కోరారు.

అలాగే ప్రొద్దుటూరు నియోజకవర్గ పరిధిలో ఎప్పటినుండో పరిష్కారానికి నోచుకోలేని మదూరు కాలువ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేయపడతామని, కానపల్లె గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సమస్యను కూడా శాశ్వితంగా పరిష్కరిస్తామన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ఉన్న ఊర్లలోనే అన్ని రకాల ప్రభుత్వ సేవలు పొందే అవకాశం కలుగుతోందన్నారు. విద్యాభివృద్ధికోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పనితీరు అభినందనీయం అన్నారు.

ఎమ్మెల్యేలు ఆదినారాయణ రెడ్డి, వరదరాజుల రెడ్డిలు మాట్లాడుతూ... సమాజంలోని వివిధ వర్గాలు, మేధావులు, నిపుణులు, ప్రజలు తమ సహకారాలు అందించి ప్రొద్దుటూరు నియోజకవర్గాన్ని పేదరహితం చేయాలని కోరారు. పేదరిక స్థాయిని తగ్గిస్తూ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి మన పరిధిలో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ సమాజ శ్రేయస్సుకు దోహదపడాలన్నారు. గ్రామాల్లో అసమానతలు తగ్గించి వనరులను సద్వినియోగం చేసుకొని పేదరికాన్ని నిర్మూలించాలన్నారు. సమాజంలోని ఉన్నత స్థాయి వ్యక్తులు ఎంతో కొంత శక్తి సామర్థ్యాలను అవసరమున్న మేరకు ఇతరులకు అనుసంధానం చేసి.. వారి ప్రాంతాన్ని అన్ని రంగాల్లో వృద్ధిలోకి తీసుకురావాలన్నారు. పేద కుటుంబాల ఆర్థిక స్వావలంబన కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక రకాల సంక్షేమ పథకాలను అందించి, వారి ఆర్థిక జీవన పరిస్థితిని మెరుగుపరుస్తున్నాయన్నారు. అన్ని రకాల ప్రభుత్వ సేవలను ప్రజలకు సంతృప్తి స్థాయిలో అందజేయాలని, అర్హతవున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా విధులు నిర్వహించే బాధ్యత.. సచివాలయ సిబ్బందికి, ఆరోగ్య కేంద్రం, రైతు సేవా కేంద్ర సిబ్బందిపై ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచులు సంఘం అధ్యక్షులు, కొత్తపల్లె పంచాయతీ సర్పంచ్ కొండ్రెడ్డి శివచంద్రారెడ్డి, తెదేపా నాయకులు ముక్తీయర్, జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ, ప్రొద్దుటూరు డిఎస్పీ భావన, డిఎంహెచ్ఓ డా. నాగరాజు, స్థానిక తహసీల్దార్ గంగయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు శక్తియుక్తులతో

# ఉన్నత స్థాయికి ఎదగాలి

**అడిషనల్ ఎస్పీ మనోజ్ రామ్నాథ్ హెగ్డే**




రాజంపేట అర్బన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

విద్యార్థులు క్రమశిక్షణతో చదవడంతో పాటు ఉన్నత విద్య తర్వాత తమ శక్తి యుక్తులతో ఉన్నత స్థాయికి ఎదిగాలని రాజంపేట పర్సనల్ ఎస్పీ మనోజ్ రామ్నాథ్ హెగ్డే అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల వార్షికోత్సవ సాంస్కృతిక, వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పట్టుదలతో చదివితే ఎంతటి లక్ష్యాన్నైనా సాధించవచ్చున్నారు. విద్యార్థులు తమ చదివిన విద్యాసంస్థకు మంచి పేరు తీసుకురావాలని, తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూత డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పురుషోత్తం, విశ్రాంత ప్రిన్సిపాల్ లు ఎన్.శ్రీరాములు నాయుడు, పి. సీతారామనాయుడు, వైస్ ప్రిన్సిపల్ కె. వెంకట నరసయ్య, ఎన్సిసి అధికారి మేజర్ విజయభాస్కర్, లెక్చరర్ పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## గజమాలతో ఘన స్వాగతం..

కడప కార్పొరేషన్ ఏప్రిల్ 2 ప్రభాత వార్త:



బిజెపి కడప జిల్లా నూతన అధ్యక్షుడు జంగిటి వెంకటసుబ్బారెడ్డి ప్రమాణ స్వీకారోత్సవానికి బుధవారం కడప పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, ఏపీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ వంగల శశి భూషణ్ రెడ్డి, బొమ్మన సుబ్బరాయుడు, సింగారెడ్డి రామచంద్రారెడ్డి లకు బీజేవైఎం నాయకులు గజమాలతో ఘనస్వాగతం పలుకారు. ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర నాయకులు బత్తల పవన్ కుమార్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్ లు మాట్లాడుతూ బిజెపి కడప జిల్లా నూతన అధ్యక్షుడు జంగటి వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. పార్టీని మరింత బలోపితం చేస్తామని తెలిపారు. కూటమి నాయకులతో కలిసి పని చేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు సురేంద్ర, ప్రవీణ్, ఓబులేసు, శ్రీకాంత్, తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఫారం ఫండు పనులను తనిఖీ చేసిన పీడీ

**చిన్నమండెం ఏప్రిల్ 2 ప్రభాతవార్త:**



మండలంలో జరుగుతున్న ఫారం పండ్ పనులను బుదవారం పీడీ వెంకటరత్నం ఆకస్మిక తనికి నిర్వహించారు. ఈ సందర్భంగా వండాడి గ్రామ పంచాయతీలో ఉపాధిహామీ ఫారం పాండ్‌ను తనికి చేసారు. కూలీల మస్టర్‌ను పరిశీలించి కూలీలను అడిగి సమస్యలు తెలుసుకొన్నారు. పనులు పారదర్శకంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో నిది సూర్య ప్రకాష్‌రెడ్డి, TA మురళి, నీతి రమణ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పశువుల నీటి తొట్లకు ఎమ్మెల్యే భూమిపూజ

**పుల్లంపేట; ఏప్రిల్ 2 ( ప్రభాతవార్త)**



భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే

మండలం బావికాడపల్లె పంచాయతీలోని శ్రీకృష్ణ మందిరం దగ్గర పశువులకు దాహార్తి తీర్చేందుకు పశువుల నీటితోట్ల నిర్మాణం కొరకు రైల్వేకోడూరు శాసనసభ్యుడు అరవ శ్రీధర్, వరలక్ష్మిలు భూమి పూజ బుధవారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ వేసవిలో మూగజీవాల దాహార్తిని తీర్చేందుకు కూటమి ప్రభుత్వం ముందస్తుగా పశువుల నీటితోట్టను నిర్మిస్తుందన్నారు. పశువుల సంరక్షణలో కూటమి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గోకులం ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరలక్ష్మి ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌కు కాల్వ కప్పి సన్మానించారు పచ్చవారిపల్లెలో తాగునీటి సమస్యల గురించి అక్కడ ప్రజలు వివరించగా సంబంధిత అధికారులతో మాట్లాడే తక్షణమే ఆ గ్రామంలో మోటారు ఏర్పాటు చేయాల్సిందిగా ఎమ్మెల్యే ఆదేశించడం జరిగింది ఈ కార్యక్రమంలో పుల్లంపేట మండల టిడిపి ఉపాధ్యక్షుడు కాకర్ల చంద్రశేఖర్ నాయుడు. తెలుగుదేశం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా పోలీసులతో ఎస్సై సమీక్షా సమావేశం

**రామసముద్రం ఏప్రిల్ 2 ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై రవికుమార్ ఆధ్వర్యంలో గ్రామ సచివాలయ మహిళా పోలీసులకు బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై జి. రవికుమార్ మాట్లాడుతూ చట్టాలపై ప్రజలకి అవగాహనా కల్పిస్తూ గ్రామాల్లో జరిగే అవాంఛనీయా సంఘటనలు సమాచారం, నాటుసారా పేకాట స్థావారాలను గుర్తించాలని ఆయన అన్నారు. మహిళా పోలీసులు గ్రామ స్థాయిలో జరిగే చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై దృష్టి పెట్టాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశం లో ఎస్సై రవికుమార్, ఏఎస్సై హిమాచలపతి, పోలీస్ సిబ్బంది మహిళా పోలీస్‌లు పాల్గొన్నారు.

## టవర్ ఏర్పాటు కోసం మంత్రికు వినతి

**కడప కార్పొరేషన్ ఏప్రిల్ 2 ప్రభాతవార్త:**



కడప జిల్లాలోని కాశీనాయన మండలంలో వెలసిన కాశీనాయన పుణ్యక్షేత్రంలో భక్తుల సౌకర్యార్థం బిఎస్ఎన్ఎల్ టవర్ ఏర్పాటు చేయాలని.. కడప డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయం ఆవరణలో ఉన్న ఖాళీ స్థలంలో మందుల నిల్వ కోసం గోడౌన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ ను బీజేవైఎం జిల్లా కార్యదర్శి చాగలమర్రి ఓబులేష్ కోరారు. ఈ సందర్భంగా ఓబులేసు మాట్లాడుతూ కడప అక్కయ్యపల్లిలోని డి.ఎం. అండ్ హెచ్ ఓ కార్యాలయంలో నడవడానికి వీలు లేని విధంగా విలువైన వస్తువులను ఎక్కడ పడితే అక్కడ ఉంచడం జరుగుతుందని తెలిపారు. దీని కారణంగా నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. డి.ఎం. హెచ్.ఓ. కార్యాలయ ఆవరణలో కొంత ఖాళీ స్థలం అనుకూలంగా ఉన్నదని చెప్పారు. కనుక స్థలాన్ని పరిశీలించి గోడౌన్ ఏర్పాటు చేసిన యెడల విలువైన వస్తువులను జాగ్రత్తగా భద్రపరచడానికి అవకాశం ఉందన్నారు. డి.ఎం. అండ్ హెచ్.ఓ కార్యాలయ ఆవరణలో గోడౌన్ నిర్మాణానికి నిర్ణయం తీసుకోవాలని మంత్రిని కోరారు.



## కేంద్ర మంత్రి నితిన్ ఘట్కరితో సాయి లోకేష్ భేటీ

**(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)**

కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ ఘట్కరితో అన్నమయ్య జిల్లా బిజెపి అధ్యక్షులు సాయి లోకేష్ బుధవారం ఢిల్లీలో భేటీ అయ్యారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి, రైల్వేకోడూరు టిడిపి ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డిలతో కలిసి మంత్రితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రస్తుతం కడప నుంచి రేణిగుంటకు వెళ్లే రహదారి పూర్తిగా దెబ్బతిని ఉందని, దీనివల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వెనువెంటనే ఈ రోడ్డును మరమ్మతులు చేయాలని వినతి పత్రం అందజేశారు. ప్రధానంగా కడప రేణిగుంటకు నాలుగు లైన్ల రహదారి మంజూరై ఉందని అయితే వాహనాల రద్దీ దృష్ట్యా దానిని వెంటనే ఆరు లైన్లకు మార్చి ఆరు లైన్ల రోడ్ల పనులను చేపట్టాలని మంత్రికి వినతి పత్రం అందజేశారు. మంత్రి సానుకూలంగా స్పందించారు.

## ముస్లింల నిరసన

**వాల్మీకిపురం, ఏప్రిల్ 02 ప్రభాతవార్త :**

కేంద్రప్రభుత్వం పార్లమెంటులో ముస్లిం సమాజానికి వ్యతిరేఖంగా, ముస్లింల హక్కులను కాలరాస్తూ భారత ప్రభుత్వం వక్స్ సవరణ బిల్లును తీసుకురావడాన్ని నిరసిస్తూ బుధవారం స్థానిక గాంధీ సర్కిల్లో ముస్లింలు ధర్నాతో పాటు నల్ల బ్యాడ్డులు ధరించి నిరసన కార్యక్రమాలను నిర్వహించారు ఈ సందర్భంగా భారత ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాన్ని మార్చుకోవాలని కోరుతూ స్థానిక అంబేద్కర్ విగ్రహానికి ముస్లింలు, ముస్లిం మత పెద్దలు వినతిప్రతం అందించి నిరసన తెలిపారు. అనంతరం మత పెద్దలు మాట్లాడుతూ పార్లమెంట్లో పూర్తి చర్చ తరువాత ముస్లింల కార్యాచరణ తెలియ జేస్తామన్నారు. ఈ



నిరసన తెలుపుతున్న ముస్లిం సోదరులు

## చలివేంద్రం ఏర్పాటు

**చాపాడు ఏప్రిల్ 02 ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన చాపాడులోని నాలుగు రోడ్ల కూడలితో పాటు, మండల పరిషత్ కార్యాలయం నందు చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈవోపీఆర్డి రాధాకృష్ణ వేణి మాట్లాడుతూ ఎండాకాలంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయమని తెలిపారు. ఇటువంటి సేవా కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ మహబూబ్ బి, కార్యదర్శి శ్రీధర్ బాబు, కంప్యూటర్ ఆపరేటర్ రాజన్న పాల్గొన్నారు.

## తొండూరు ఎస్సై బదిలీ

**తొండూరు ఏప్రిల్ 2 (ప్రభాతవార్త,):**

స్థానిక తొండూరు మండలం ఎస్సైగా పెద్ద ఓబన్న గత సంవత్సర కాలంగా విధులు నిర్వహిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఎస్ఐలు బదిలీ కార్యక్రమంలో తొండూరు ఎస్సై వల్లూరు పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు. తొండూరు మండల వ్యాప్తంగా చుట్టుపక్కల గ్రామాల్లో సక్రమంగా విధులు నిర్వహిస్తూ ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకొని గొడవలు అల్లర్లు జరగకుండా వాటిని నిరోధించడంలో మంచి పేరు ప్రఖ్యాతలు పొందినారు. స్టేషన్ కు వచ్చే వారితో మాట్లాడి వారి సమస్యలను సున్నితంగా పరిష్కరించడం, సర్ది చెప్పడం ఇలా సమస్యలను పెద్దవి కాకుండా అంతటితోనే ఆగిపోయే విధంగా చొరవ చూపారు.

## గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలి

**వాల్మీకిపురం, ఏప్రిల్ 02 ప్రభాతవార్త:**



సమావేశంలో మాట్లాడుతున్న నరేంద్ర కుమార్ రెడ్డి

సమిష్టిగా అందరం కలిసి గ్రామస్థాయిలో భాజపాను బలోపేతం చేద్దామని భాజపా కార్యకర్తలు, నాయకులను ఉద్దేశించి భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు పులినరేంద్రకుమార్రెడ్డి అన్నారు బుధవారం ఉదయం స్థానిక ఆర్ అండ్ బీ అతిథిగృహంలో మండల భాజపా కార్యవర్గాన్ని ఆ పార్టీ మండల అధ్యక్షుడు జాకీర్రుస్సేన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. అంతకు మునుపు ఏర్పాటు చేసిన సమావేశాన్ని ఉద్దేశించి నరేంద్రకుమార్రెడ్డి మాట్లాడుతూ మండల ఉపాధ్యక్షుడిగా గోవిందరాజులు, రాజారెడ్డి ఆంజినేయులు, ప్రధాన కార్యదర్శులుగా విష్ణుచైతన్య, మారుతి రెడ్డి, కార్యదర్శులుగా మాధవరెడ్డి, సుధీర్, ప్రసాద్, కోశాధికారిగా నవీన్ కుమార్, సోషల్ మీడియా కన్వీనర్గా రెడ్డిశేఖర్లను ఎంపిక చేశామని తెలిపారు. అనంతరం కార్యవర్గ సభ్యులకు నియమాక పత్రాలను నరేంద్రకుమార్రెడ్డి అందజేశారు. నూతన కార్యవర్గ సభ్యులు మండల పరిధిలోని గ్రామస్థాయిలో భాజపాను పటిష్ఠం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలోని భాజపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎర్రబ్యాడ్జీలుతో నిరసన



**మైదుకూరు, ఏప్రిల్ 02, ప్రభాతవార్త:**

డిపో మరియు గ్యారేజీ స్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా ఇంతవరకూ కనీసం చర్చించక పోవటంపై, రాష్ట్ర పిలుపుమేరకు ఎర్ర బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేసిన ఎన్ఎంయుఏ నాయకులు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సిబ్బందిపై పనిభారం పెంపుదల మరియు ఒత్తిడికి గురి చేయటం వల్ల ఎన్నడూ లేని విధంగా సిబ్బంది మరణాల సంఖ్య పెరగడంపై కౌన్సిల్ తీవ్ర ఆందోళన, తీవ్ర అనారోగ్య పరిస్థితులలో చికిత్స నిమిత్తం ఏపీఎస్ఆర్టీసీ నందు హాస్పటల్స్ ఉన్నప్పటికి,ప్రభుత్వ ఉద్యోగులం అని చెప్పి ఈ హెచ్ఎస్‌నకు పంపటం వలన కనీస విద్య లేని వారికి ఈ ఈహెచ్ఎస్ వైద్యం అందక తీవ్ర ఇబ్బందులకు గురి అగుచూ ఈ మధ్యకాలంలో మరణాల సంఖ్య కూడా పెరగటం పాత వైద్య సదుపాయం, దీర్ఘకాలికంగా పెండింగులో ఉన్న క్రింది స్థాయి ఉద్యోగుల ప్రమోషన్ల సంబంధించి తగిన చర్యలు తీసుకొని సిబ్బందిలో ఏర్పడియున్న ఆందోళనలు తొలగించవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎర్ర బాడ్జెస్ ధరించి నిరసన తెలుపుతున్న మైదుకూరు డిపో ఎన్. యం.యు.ఏ సిబ్బంది.డిపో ప్రెసిడెంట్ సుర సుర నాగరాజు,డిపో సెక్రటరీ వి.సుబ్బారాయుడు, ట్రెజరర్ ఎన్.ఎస్.రాయుడు మరియు సభ్యులు పాల్గొన్నారు.

## చెన్నకేశవ స్వామి గుడిలో చోరీయత్నం

**ముద్దనూరు, ఏప్రిల్ 02, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని కొర్రపాడు గ్రామం చెన్నకేశవ స్వామి, రామాలయం, శివాలయం, ఆంజనేయ స్వామి ఆలయలలో బుధవారం మధ్యాహ్నం దొంగతనానికి పాల్పడి విఫలం చెందినట్లు స్థానికులు తెలిపారు. గ్రామ ప్రజల వివరాల మేరకు చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం, సోమవారం గ్రామ ప్రజలు సమీప బంధువులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా ఉత్సవాలను నిర్వహించినట్లు పేర్కొన్నారు. బుధవారం మధ్యాహ్నం సమయంలో ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన ఇద్దరు యువకులు దొంగతనానికి పాల్పడినట్లు గుర్తించారు స్వామివారి ఆలయంలోకి ప్రవేశించి విలువైన వస్తువులను మరియు హుండీలోని డబ్బులు సంచిలో మూట కట్టుకొని పారిపోయే ప్రయత్నం చేస్తుండగా గ్రామస్తులు వెంబడించడంతో ఆలయంలోనే వదిలేసి వెళ్లినట్లు వివరించారు. దొంగతనం జరిగి విఫలం చెందిన ఘటన తెలిసిన వెంటనే దేవాదాయ శాఖ సిబ్బంది, స్థానిక పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని దొంగతనానికి పాల్పడిన ఆలయ పరిసరాలను పరిశీలించి పూర్తి వివరాలు సేకరించే పనిలో నిమగ్నమైనట్లు గ్రామ ప్రజలు తెలిపారు.

## సుండుపల్లి వారపు సంతలు వేలం..

**సుండుపల్లె, ఏప్రియల్ 02, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కూరగాయలు సంత పశువుల సంత వేలం పాట 2025, 26 సంబంధించి ఏప్రియల్ 02 వ తేది అనగా బుధవారం డి ఎల్ పి ఒ మస్తాన్ వలి అధ్యక్షతన గ్రామ సచివాలయం సుండుపల్లి నందు జరిగింది. కూరగాయలు సంత 15,75,000/ రూపాయలకు రెడ్డిచర్ల. వెంకటరమణ పాడి దక్కించు కొన్నారని, అలాగే పశువుల సంత 6,45,000/ రూపాయలు పాడి గొడుగు నారాయణ దక్కించు కొన్నారని, కూరగాయల సంత కు 18 మంది డిపాజిట్ కట్టినారని అలాగే పశువుల సంతకు 17 మంది డిపాజిట్ కట్టినారని, ఎలాంటి సమస్యలు లేకుండా వేలం పాట జరిగిందని ఈ ఓ పి ఆర్డి సురేష్ బాబు తెలిపారు.

## అక్రమ మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్టు

**రామసముద్రం ఏప్రిల్ 2 ప్రభాతవార్త**

మండలం పెద్దకురుప్పల్లె గ్రామ పంచాయతీ బసవన్న కట్టలో అక్రమ మద్యం అమ్మకాలు చేస్తున్న వెంకటరమణారెడ్డిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి ఎనిమిది వందల విలువ గల 20 కర్ణాటక టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు స్థానిక ఎస్సై రవికుమార్ తెలిపారు. అతనిపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలిస్తామని అన్నారు. అక్రమ మద్యం అమ్మకాలు సాగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్సించేది లేదన్నారు. కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు

**రామసముద్రం,ఏప్రిల్2, ప్రభాతవార్త**

రామసముద్రం మండలం,కాప్పల్లి గ్రామ పంచాయతీ, గజ్జలవారిపల్లి సమీపంలో బుధవారం కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో చంబకూరుకు చెందిన ద్విచక్ర వాహనదారుడు మునివెంకటప్ప తీవ్రంగా గాయపడ్డారు. మెరుగైన వైద్యం కోసం మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



50 ఏళ్ల తర్వాత తమ గురువులతో కలిసిన పూర్వ విద్యార్థులు

**పీలేరు ఏప్రిల్ 2 ప్రభాతవార్త :**

పీలేరు ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థులు తమ మధుర స్మృతులను గుర్తు చేసుకుంటూ అపూర్వంగా కలిశారు. పీలేరు తిరుపతి మార్గంలోని ఎంఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో పీలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల 1975 ఎస్.ఎస్.సి బ్యాచ్ పూర్వ విద్యార్థులు బుధవారం కలిశారు. 50 ఏళ్ల తర్వాత వీరి కలయిక ఒక మరపురాని జ్ఞాపకంగా నిలిచింది. ఈ సందర్భంగా వారు తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆనందంగా గడిపారు. 82 ఏళ్ళ వయస్సులోనూ తమ ఆహ్వానాన్ని మన్నించి వచ్చిన గురువులు కె.ఆర్. వెంకట రెడ్డి, ఏ. రెడ్డి సుబ్రమణ్యంలను చూసినా పూర్వ విద్యార్థులు భావోద్వేగానికి లోనయ్యారు. చిన్ననాటి జ్ఞాపకాలను అందరికీ గుర్తు చేశాయి. పూర్వ విద్యార్థులు తమ బాల్యంలోని అనేక సంఘటనలను ఒకరితో ఒకరు పంచుకంటూ సమావేశంలో పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడం, టేబుల్స్ తయారు చేయడం. మెరిట్ స్కాలర్‌షిప్‌లను చేసి విద్యార్థులకు అందించడం. ఈ సమ్మేళనం కేవలం పూర్వ విద్యార్థులను కలపడమే కాకుండా, పాఠశాల అభివృద్ధికి, పేద విద్యార్థులకు సహాయం చేయడానికి కూడా ఒక వేదికకానుంది. ఈ సమ్మేళనం పూర్వ విద్యార్థుల మధ్య స్నేహాన్ని, అనుబంధాన్ని మరింత బలపరిచింది. ఈ సమావేశానికి 75 మంది పూర్వ విద్యార్థులు తమ కుటుంబ సభ్యులతో కలసి హాజరయ్యారు. కార్యక్రమానికి ముఖ్యులుగా వంగిమళ్ళ రామచంద్ర, మల్లికార్జున రెడ్డి, శంకర్ రెడ్డి, ఈశ్వరరావు, సేతు మాధవరెడ్డి, పురం రమణ, నాగరాజు, జ్యువలరీ ప్రకాష్, వందమంది పూర్వ విద్యార్థులు వివిధ ప్రాంతాల నుండి పాల్గొన్నారు.

## నీటి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తాం



**లక్కిరెడ్డిపల్లి : ఏప్రిల్ 02 ప్రభాత వార్త**

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ల ప్రత్యేక చొరవతో లక్కిరెడ్డి పల్లె మండలం వ్యాప్తంగా నీటి ఎద్దడి ఉన్న ప్రతి గ్రామంలో బోర్లు వేయించి నీటి సమస్యకు పరిష్కరించేలా కృషి చేస్తున్నట్లు టీడీపీ నాయకులు యనమల మదన్ మోహన్ పేర్కొన్నారు. నిన్నటి దినం దాహార్తిని తీర్చాలంటూ నిరసన కార్యక్రమం చేపట్టిన దప్పేపల్లి గ్రామం కొండవాండ్ల పల్లిలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాలు మేరకు యంపిడివో అధికారిని ఉషారాణి ,ఆర్ డబ్ల్యుఎస్ ఎ ఈ కిషోర్ కుమార్ లతో కలిసి టిడిపి నాయకులు మదన్ మోహన్ లు పర్యటించారు. అక్కడ నెలకొన్న నిటి ఎద్దడి సమస్యను స్థానిక నాయకులూ ఉమా మహేశ్వర రెడ్డి, రెడ్డయ్య రామంజులతో పరిష్కరించారు. కొండవాండ్ల పల్లిలో ఉన్నటువంటి ప్రభుత్వ స్కీం బోరులో నీరు పుష్కలంగా ఉందని అదనంగా 3 నుండి 5 పైపులు ఏర్పాటు చేసినట్లయితే నిటి ఎద్దడిని నివారించావచ్చునన్నారు. సత్వరమే కావాల్సిన పైపులను ఏర్పాటు చేయాలనీ ఆర్ డబ్ల్యుఎస్ ఎ ఈ కిషోర్ కు యం పి డి వో అధికారిని ఉషారాణి ఆదేశించారు. పల్లెలో నీటి ఎద్దడిని నివారించేందుకు అధికార యంత్రాంగం ప్రత్యేకమైన చొరవ చూపుతున్నారని, కూటమి సంక్షేమం అభివృద్ధికి రెండు కళ్ళుగా పని చేస్తుందని వారు గుర్తు చేశారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సహకరంతో వారి సోదరులు డాక్టర్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి అద్వర్యంలో లక్కిరెడ్డి పల్లి మండలంలో అన్ని రంగాలలో అభివృద్ధి బాటలో నడిపించాలా కృషి చేస్తామన్నారు.

## ఏనుగుల దాడిలో నష్టపరిహారం పంపిణీ

**రైల్వే కోడూరు ఏప్రిల్ 2 ప్రభాతవార్త**



మండలంలోని గత నెల రోజుల క్రితం ఉర్లగడ్డ పోడు అటవీ సమీప ప్రాంతంలో ఏనుగుల దాడిలో ముగ్గురు చనిపోగా మరో ముగ్గురు తీవ్రంగా గాయపడిన విషయం విధితమే ఈ నేపథ్యంలో అటవీ శాఖ మంజూరు చేసిన నగదును బుధవారం రైల్వేకోడూరు సబ్ డి ఎఫ్ ఓ సుబ్బురాజు, డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ జగన్నాథ్ సింగ్ ఆదేశాల మేరకు దాడుల్లో మరణించిన వారి బంధువులకు పలిగల రాజశేఖర్, టి సిద్దయ్య, టి చెంగమ్మ లకు ఒక్కొక్కరికి ఐదు లక్షల చొప్పున చెక్కులను పంపిణీ చేసినట్లు రైల్వేకోడూరు రేంజర్ శ్యాంసుందర్ తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం అటవీ ప్రాంతంలో జంతువుల దాడిలో మరణించిన వారికి ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందజేయడం జరిగిందని శ్యాంసుందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌బిఓ జనార్ధన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీలంటే అధికారులకు అలుసా?

**- పలు శాఖల అధికారులు గైర్హాజరు**



**కలికిరి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని చిన్నమాలపల్లెలో బుధవారం తహసీల్దార్ మహేశ్వరీ భాయ్ అధ్యక్షతన పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమానికి పలు శాఖల అధికారులు గైర్హాజరయ్యారు. హాజరైన వారిలో హెడ్ కానిస్టేబుల్ రఫీ, వీఆర్వో శిల్ప కుమారి, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎ.రెడ్డిరామ్, శ్రీనివాస వర్మ, గడ్డం ఏసురాజులు హాజరయ్యారు. మిగిలిన శాఖల అధికారులు గైర్హాజరయ్యారు. దీంతో మండలంలో ఎస్సీ, ఎస్టీలంటే మండల ప్రజా ప్రతినిధులకు వివిధ శాఖల అధికారులకు అంత అలుసా అనే అంశంపై చర్చ జరుగుతూ అధికారుల తీరుపై విమర్శలు వినపడుతున్నాయి. మండలాల్లో ప్రతి నెలా చివరి రోజున పౌరహక్కుల దినోత్సవం నిర్వహించి ఎస్సీ, ఎస్టీల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలనేది జిల్లా కలెక్టర్ ఆదేశాలు. కానీ మండలంలో జరుగుతున్న ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ సమావేశానికి అధికారులు గైర్హాజరవడం జరుగుతోంది. ప్రతి నెల చివరి రోజున జరిగే సమావేశానికి ఎందుకు అధికారులు శ్రద్ధ చూపడం లేదని విమర్శలున్నాయి.తహసీల్దార్ మహేశ్వరీభాయ్‌ని పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమానికి వివిధ శాఖల అధికారుల గైర్హాజరుపై ప్రభాతవార్త వివరణ కోరగా అన్ని శాఖల అధికారులకు సమాచారం ఇచ్చామని జరగనున్న కార్యక్రమాలకు కూడా వారికి ముందస్తు సమాచారం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గైర్హాజరైన వారి సమాచారం జిల్లా స్థాయి అధికారులకు పంపడం జరుగుతుందని తహసీల్దార్ తెలిపారు.

## ముస్లింలను మోసం చేయడమే లక్ష్యంగా..

**నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు రెడ్డిసాహెబ్**

**మదనపల్లె, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :**



సమావేశంలో మాట్లాడుతున్న రెడ్డిసాహెబ్

వక్స్ బిల్లుకు ఎన్‌డిఏ భాగస్వామ్యమైన టిడిపి, జనసేన పార్టీలు మద్దతు ఇవ్వడం ముస్లిం సమాజానికి ద్రోహం చేసినట్లే అవుతుందని మదనపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక విలేకర్లతో ఆయన మాట్లాడుతూ టిడిపి, జనసేన పార్టీలు వక్ఫ్ సవరణ చట్టం 2024ను పార్లమెంటు సభల్లో వక్స్‌బిల్లును వ్యతిరేకించి ముస్లింలకు న్యాయం చేయాలని లేనిపక్షంలనో ముస్లింలు తీవ్ర వ్యతిరేకతను టిడిపి, జనసేనలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ముస్లింల ఆర్థిక స్థితిగతులపై దెబ్బకొట్టడానికే వక్ఫ్‌బిల్లు తీసుకువచ్చారని బిజెపిపై విమర్శలు గుప్పించారు. ఓటు రాజకీయాల కోసం ఇలాంటి అనైతిక చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ బిల్లుకు టిడిపి, జనసేన మద్దతు ఇస్తే రాబోయే రోజుల్లో ముస్లింల నుంచి తీవ్ర వ్యతిరేకత తప్పదని హెచ్చరంచారు. ఈ సమావేశంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు డాక్టర్ ఎస్‌కె. బాషా, మమమ్మద్ ఫీర్, తదితరులు పాల్గొన్నారు.

## బిల్లును టిడిపి, జనసేనలు వ్యతిరేకించాలి

**వైఎస్ఆర్ నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్‌అహ్మద్**

**మదనపల్లె, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :**



సమావేశంలో మాట్లాడుతున్న నిస్సార్‌అహ్మద్

ముస్లింల మనోభావాలను దెబ్బతీసే వక్ఫ్‌చట్ట సవరణ బిల్లును టిడిపి, జనసేనలు వ్యతిరేకించాలని వైఎస్ఆర్ నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపిలోని ముస్లిం ప్రజాప్రతినిధులు, నాయకులు వక్ఫ్‌బిల్లుపై ఎలా స్పందిస్తారు. ఎలా వ్యతిరేకిస్తారు వేచి చూడాలన్నారు. బిల్లుకు మద్దతు ఇస్తే ముస్లిం ద్రోహులుగా మిగిలిపోతారన్నారు. ముస్లింలు ఒక్కసారి వక్ఫ్‌బోర్డుకు ఆస్థులు ఇస్తే తిరిగి తీసుకునే హక్కును కోల్పోతారన్నారు. ఇచ్చేహక్కు ఉన్నప్పుడు తిరిగి తీసుకునే హక్కు లేకపోవడం అటువంటి ఆస్థిని ఆక్రమించుకున్న అక్రమణదారులకు ఎలా ఉంటుందని ప్రశ్నించారు. వక్ఫ్ చట్ట సవరణ బిల్లుకు ఎన్‌డిఏ భాగస్వామన్యమైన టిడిపి, జనసేన పార్టీలు మద్దతు ఇవ్వడం ముస్లిం సమాజానికి ద్రోహం చేసినట్లే అవుతుందన్నారు. చంద్రబాబు నాయడు ముస్లింలకు వచ్చిన హామీ మేరకు వక్ఫ్‌ఆస్థుల రక్షణ కోసం పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న బిల్లును వ్యతిరేకించాలని ముస్లిం సమాజం కోరుకొంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లింలు పాల్గొన్నారు.

## ఎస్‌సి,ఎస్‌టిసెల్ డిఎస్‌పి పోస్టులు భర్తీ చేయాలి

**బహుజన రాష్ట్ర అధ్యక్షులు శ్రీచందు డిమాండ్**

**మదనపల్లె, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :**



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

ఏపిలోని ఎస్‌సి, ఎస్‌టి సెల్ పోలీస్‌స్టేషన్‌లో ఖాళీగా ఉన్న డిఎస్‌పి పోస్టులను వెంటనే భర్తీ చేయాలని బహుజన రాష్ట్ర అధ్యక్షులు శ్రీచందు కోరారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ ఏపిలోని ఎస్‌సి, ఎస్‌టి సెల్ విభాగంలోని పోలీస్‌స్టేషన్లలో దాదాపు 98 డిఎస్‌పి పోస్టులను ఖాళీగా ఉన్నాయని, 2024 ఎన్నికల ముందు రాష్ట్రంలో ఎస్‌సి, ఎస్‌టి బాధితులకు సత్వర న్యాయం చేస్తున్న డిఎస్‌పిలను తొలగించడం జరిగిందన్నారు. కావున వారిని తిరిగి వెంటనే విధుల్లోకి తీసుకొని పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బహుజన నాయకులు పాల్గొన్నారు.

## నిమ్మనపల్లెలో బిజెపి కార్యకర్తల సమావేశం

**నిమ్మనపల్లె, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :**



నూతన కమిటీని ఎన్నుకొంటున్న దృశ్యం

మండల కేంద్రమైన నిమ్మనపల్లెలోని బస్టాండు ప్రాంతంలో బిజెపి మండల అధ్యక్షులు రెడ్డివారి సునీల్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ఆకుల క్రిష్ణమూర్తి, భగవాన్, భాస్కర్‌రెడ్డి, అరవ శేఖరయ్య కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం బిజెపి తరపున చేపడుతున్న పలు పథకాల గురించి మండల వాసులకు మండల అధ్యక్షులు వివరించారు. ఈ సందర్భంగా మండల కమిటి ఏర్పాటు అయ్యింది. నూతన కమిటీలో నూతన అధ్యక్షులుగా రెడ్డివారి సునీల్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులుగా మదన్‌మోహన్‌రెడ్డి, శ్రీరాములు, కె.సురేష్, ఎంశ్యామల, జ్ఞానేశ్వర్‌లు ఎంపిక కాగా, జనరల్ సెక్రటరీగా పి.నాగరాజు, చిన్నరెడ్డిప్పలు, సెక్రటరీలుగా వి.వెంకటరమణ, ఎ.రామూర్తి, పి.శివయ్య, కేశవ, నాగలక్ష్మి, దివ్యశ్రీ, కడపల శ్రీరాములను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

## పోలీస్‌స్టేషన్‌ను అకస్మిక తనిఖీ

**నిమ్మనపల్లె, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :**



పోలీసులతో సమావేశం నిర్వహించిన సిఐ

మదనపల్లె రూరల్ సిఐ సత్యనారాయణ బుధవారం నిమ్మనపల్లె పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అదే విధంగా పోలీస్ సిబ్బంది మహిళా పోలీసులతో సమీక్ష సమావేశం నిర్వహించి గ్రామాల వారీగా సమస్యలపై అడిగి తెలుసుకొన్నారు. మండలకేంద్రమైన నిమ్మనపల్లెలో సిసికెమరాల పనితీరును గురించి బస్టాండులోని ట్రాఫిక్ సమస్యపై ఎస్ఐ తిప్పేస్వామిని అడిగి తెలుసుకొన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఐతోపాటు సిబ్బంది, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## కడప-బద్వేలు రహదారిలో పొంచి ఉన్న ప్రమాదం

**సిద్దవటం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:**



కడప-బద్వేలు ప్రధాన రహదారిలోని సిద్దవటం పెట్రోలు బంకు పక్కన పొలంలో బావి ఉండడంతో వాహనదారులకు ప్రమాదం పొంచి ఉంది. కడప నుంచి నిత్యం వాహనాలు సిద్దవటం మీదుగా వివిధ ప్రాంతాలకు ప్రయాణిస్తుంటాయి. ఇటీవల కాలంలో రాజధానికి సిద్దవటం మీదుగా వాహనాలు ప్రయాణిసఉ్తుండడంతో వాహనాల సంఖ్య అధికమైంది. పగలు, రాత్రి వేళల్లో రెండు, మూడు వాహనాలు క్రాసింగ్ అయ్యే సమయంలో బావిలో పడే అవకాశం లేకపోలేదు. ఇన్నాళ్లు కంప చెట్లు ఉండడంతో బావి ఉందనే సంగతి ఎవరికీ తెలియకపోగా కంప చెట్లు తొలగించడంతో రాతి బావి ఉందనే విషయం తెలిసింది. పెట్రోలు బంకు పక్కనే ఉన్న రాతి బావిని పూడ్చకపోతే వాహనదారులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఇప్పటికైనా ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి బావిని పూడ్చే ప్రమాదాలు నివారించాలని వాహనదారులు కోరుతున్నారు. ఈ విషయమై ఆర్‌అండ్‌బీ ఏఈ గంగిరెడ్డిని వివరణ కోరగా ప్రమాదాలు జరగకుండా ఆ ప్రాంతానికి వెళ్లి పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

# సాక్ష్యం చెప్పేందుకు బాలల వయసుతో నిమిత్తం లేదు

(ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ సెక్షన్-118 ప్రకారం బాలల సాక్ష్యాన్ని పరిగణన లోనికి తీసుకోవచ్చు-సుప్రీం కోర్టు స్పష్టీకరణ)

**బద్వేలు లీగల్, ఏప్రిల్ 02 ప్రభాతవార్త :**

ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ సెక్షన్-118 ప్రకారం పిల్లల సాక్ష్యాన్ని పరిగణన లోనికి తీసుకొనవచ్చని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. అయితే సాక్ష్యం చెప్పే బాలలకు ప్రశ్నలను అర్థం చేసుకుని వాటికి హేతుబద్ధమైన సమాధానాలిచ్చే సామర్థ్యం వుందో, లేదో అనే అంశాన్ని పరిశీలించాల్సి వుంటుందని పేర్కొనింది. సాక్ష్యాధార చట్టంలో సాక్ష్యం చెప్పడానికి నిర్ణీత వయసును పేర్కొనబడలేదని, పిల్లల సాక్ష్యాన్ని పరిశీలించకుండా తిరస్కరించకూడదని తెలిపింది. సెక్షన్-118 ప్రకారం పిల్లల వాంగ్మూళాన్ని నమోదు చేసినపుడు ట్రయల్ కోర్టు ప్రాథమిక విచారణ జరపాలని ఆ చిన్నారి సాక్షికి ప్రశ్నలను అర్థం చేసుకోగల శక్తి వుందో, లేదో పరీక్షించాలని వెల్లడించింది. ట్రయల్ కోర్టు కూడా తన సంతృప్తిని వ్యక్తం చేయాలని తన అభిప్రాయాన్ని నమోదు చేయాలని ధర్మాసనం తెలిపింది. ఓ వ్యాజ్యమునకు సంబంధించి భార్య హత్యకు భర్తే కారణమంటూ ట్రయల్ కోర్టు విధించిన జీవిత ఖైదుకు సంబంధించి ఏడేళ్ల కుమార్తె ఇచ్చిన సాక్ష్యం చెల్లదంటూ మధ్యప్రదేశ్ హైకోర్టు కొట్టివేసింది. దీనిపై విచారణ నిర్వహించిన సుప్రీం కోర్టు ధర్మాసనం ఆ చిన్నారి సాక్ష్యం చెల్లుతుందని పేర్కొనింది. మధ్యప్రదేశ్‌కు చెందిన ఓ వ్యక్తి తన భార్యను ఇంట్లో హత్య చేశాడు. అదే సమయంలో అక్కడే వున్న వారి ఏడేళ్ల చిన్నారి తన తండ్రి తన తల్లిని చంపడాన్ని చూసింది. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకోగా అక్కడే వున్న చిన్నారి తన తండ్రే తల్లిని చంపాడంటూ జరిగిన విషయాన్ని పోలీసులకు సవివరంగా తెలియజేసింది. హైకోర్టులో కూడా ఇదే విషయాన్ని సదరు చిన్నారి సాక్ష్యంగా చెప్పింది. అయితే మధ్యప్రదేశ్ హైకోర్టు దీనిని త్రోసిపుచ్చుతూ బాలిక వయసు తక్కువ వుందని, ఆమె నిజం చెబుతుందో, లేదో తెలియడం లేదని వ్యాఖ్యానించింది. ఈ క్రమంలో పోలీసులు సుప్రీం కోర్టును ఆశ్రయించగా విచారణ జరిపిన ధర్మాసనం బాలలు చెప్పే సాక్ష్యం కూడా చెల్లుబాటు అవుతుందని ఎవిడెన్స్ యాక్ట్‌లో సాక్షులకు ఏలాంటి కనీస వయసును నిర్ధారించలేదని వెల్లడిస్తూ బాలల సాక్ష్యాలను పూర్తిగా తిరస్కరించలేమని, బాలిక వయసు తక్కువ వుందనే నెపంతో ఆమె సాక్ష్యాన్ని పరిగణన లోనికి తీసుకోకపోవడం సరికాదని ధర్మాసనం త్రోసిపుచ్చుతూ ఈ తీర్పును వెలువరించింది.

# అవినీతి చక్రవర్తి జగన్

జిల్లా అధ్యక్షుడిగా జంగిటి వెంకటసుబ్బారెడ్డి ప్రమాణ స్వీకారం

మంత్రి సత్య కుమార్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి



**కడప కార్పొరేషన్ ఏప్రిల్ 02 ప్రభాతవార్త:**

గత వైసిపి పాలనలో రాష్ట్రం అప్పుల ఊబిలో కురుకుపోయిందని, ఆర్థిక విధ్వంసం జరిగిందని, విద్యుత్ శాఖలో సుమారు రూ.1.25 వేల కోట్ల అప్పులు చేశారు. అలాగే రెవెన్యూ, వైద్యం, తదితర అన్ని మంత్రిత్వ శాఖలలో అప్పులు చేశారని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి లు ఆరోపించారు. గతంలో తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని దోచుకుని, 34 కేసులు ఉన్న అవినీతి చక్రవర్తి రాష్ట్రంలో అవినీతి జరుగుతుందని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. బుధవారం కడప హరిత హోటల్లో బిజెపి కడప జిల్లా అధ్యక్షులుగా జంగిటి వెంకట సుబ్బారెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. అందరూ అభినందించారు. శాలువాలు కప్పి గజమాలతో సన్మానించారు. అంతకు మునుపు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ అందరికీ ధన్యవాదాలు తెలిపారు కడప జిల్లాలో పార్టీని మరింత బలోపితం చేస్తానని చెప్పారు. కార్యకర్తలకు అండగా ఉంటూ ప్రజా సమస్యల కోసం పాటుపడతానని తెలిపారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్, ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆదినారాయణ రెడ్డి, ఏపీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ వంగల శశి భూషణ్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలో దేశం అని విధాలుగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలోనే నాలుగో స్థానంలో ఉందన్నారు. సంక్షేమ ఫలాలు అందుతున్నాయని చెప్పారు. దేశంలోని 15 రాష్ట్రాల్లో బిజెపి అధికారంలో ఉందని తెలిపారు. 21 రాష్ట్రాల్లో ఎన్డీఏ కూటమి ఉందని కూడా చెప్పారు. కాశీనాయన మండలంలోని జ్యోతి క్షేత్రంలో సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. రాష్ట్రంతో పాటు కడప జిల్లా కూడా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పథకాల కమిటీ నాయకులు సింగారెడ్డి రామచంద్రారెడ్డి, బిజెపి నాయకులు శ్రీనాథ్ రెడ్డి, బొమ్మన సుబ్బరాయుడు, బాలకృష్ణ యాదవ్, లక్ష్మి నారాయణ రెడ్డి, రమేష్ నాయుడు, బొజ్జ రోషన్న, బీజేవైఎం నాయకులు పవన్ కుమార్, బొమ్మన విజయ్, సురేంద్ర, ప్రవీణ్, ఓబులేసు, జనసేన కడప జిల్లా అధ్యక్షులు సుంకర శ్రీనివాసులు, సివి రమణ, రంజిత్, వేణు, టీడీపీ నాయకులు హరి ప్రసాద్, జిల్లా వ్యాప్తంగా ఉన్న బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడే అతి పెద్ద జాతర.. బలిజపల్లి జాతర..!

- ఈ జాతరకు 200 సంవత్సరాల పైబడి చరిత్ర
- లక్ష మందికి మించి భక్తులు హాజరవుతారని అంచనా..
- ముందు జాగ్రత్త చర్యగా గట్టి పోలీస్ బందోబస్తు
- బలిజపల్లి మొత్తం సీసీ కెమెరాలతో నిఘా



**(అన్నమయ్య ప్రతినిధి - ప్రభాతవార్త)**

అన్నమయ్య జిల్లాలోనే అతి పెద్ద జాతరగా రాజంపేట పట్టణానికి సమీపంలోని బలిజపల్లి గంగమ్మ జాతర ప్రసిద్ధి చెందింది. 200 సంవత్సరాల పైబడి చరిత్ర కలిగిన ఈ జాతర బుధవారం అర్థరాత్రి నుండే మొదలుకానుంది. కోరిన కోరికలు తీర్చే తల్లిగా పేరున్న గంగమ్మ తల్లి జాతరలో అన్నమయ్య జిల్లా నుండే కాకుండా రెండు తెలుగు రాష్ట్రాల్లో స్థిరపడిన వేలాదిమంది భక్తులతో పాటు గల్ఫ్‌దేశాల నుండి కూడా భారీగా భక్తులు రావడం ఆనవాయితీ. భక్తులు భారీగా జాతరలో పాల్గొంటుండడంతో పోలీస్‌శాఖ భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఈ మేరకు రాజంపేట ఏఎస్పీ మనోజ్ రామ్‌నాథ్ హెగ్డే ఆధ్వర్యంలో రాజంపేట పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని సిఐల ఆధ్వర్యంలో జాతరకు భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటైంది. బుధవారం సాయంత్రం నుండే బలిజపల్లి గ్రామం పూర్తిగా పోలీసుల ఆధీనంలోకి వెళ్ళింది. జాతరకు ఇద్దరు సిఐలు, 4గురు ఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్స్‌తో పాటు 80 మంది పోలీసులతో పాటు స్పెషల్ పార్టీ పోలీసులతో బందోబస్తుకు వినియోగించారు. గంగమ్మ జాతర మొత్తం సిసి కెమెరాలతో నిఘా ఉంచారు. జాతర ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. జాతరకు వచ్చే భక్తుల కోసం 3 ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్ ఉంటుందని, నూనెవారిపల్లి వైపు నుండి వచ్చే వాహనాలకు రాజు స్కూల్ వెనుకవైపు, గంగిరెడ్డిపాలెం మార్గం ద్వారా వచ్చే వాహనాలకు బలిజపల్లి టర్నింగ్ వద్ద , మన్నూరు వైపు నుండి వచ్చే వాహనాలకు నారపురెడ్డిపల్లి వద్ద పార్కింగ్ వసతి కల్పించినట్టు తెలిపారు. బుధవారం సాయంత్రం నుండి జాతర ముగిసే వరకు బలిజపల్లి గ్రామం సీసీ కెమెరాల నిఘాలో ఉంటుంది, విశేషమైన ప్రాశస్త్యం కలిగిన తల్లిగా బలిజపల్లి గంగమ్మను భక్తులు ఆరాధించడం వల్లే 1 లక్ష మందికి పైగా భక్తులు జాతరలు అమ్మవారిని దర్శించుకునేందుకు తరలిరావడం ఆనవాయితీగా వస్తుంది. ఎట్టకేలకు ఇక్కడి ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు జ్యోక్యంతో కారణాలు ఏమైనా ఈ ఏడాది బలిజపల్లి గంగమ్మ జాతర గతంలో లాగా కాకుండా సకాలంలో జరుగుతుంది. గంగమ్మ జాతర చరిత్ర తీసుకుంటే మొట్టమొదటగా బలిజపల్లి గంగమ్మ తల్లి రాజంపేట మండలం తుమ్మల అగ్రహారంలో వెలిసిందని పెద్దలు చెపుతుంటారు. అప్పటి నుండి ఈ జాతరను నిర్వహించేవారు కాలక్రమేణా జనాభా పెరిగిపోవడంతో అక్కడ స్థలం సరిపోకపోవడం వల్ల గంగమ్మ తల్లి సమీపంలోని బలిజపల్లిలో వెలిసిందని పెద్దలు చెబుతున్నారు. అప్పటి నుండి ఈ జాతరను బలిజపల్లిలో నిర్వహిస్తూ వస్తున్నారు. గతంలో గంగమ్మ జాతరను ఉగాది తరువాత 3వ గురువారం లేకుంటే 5వ గురువారం చేసేవారు. కాని ప్రస్తుతం గత కొన్ని సంవత్సరాం నుండి కారణాలు ఏమైనా ఆలస్యంగా నిర్వాహకులు నిర్వహిస్తూ వస్తున్నారు. బలిజపల్లి గంగమ్మ జాతర చేయాలంటే మండలంలోని బలిజపల్లి, తుమ్మల అగ్రహారం, నారపురెడ్డిపల్లి గ్రామస్తులు సమావేశమై నిర్ణయం తీసుకుంటుంటారు. ఈ మూడు గ్రామాల ప్రజలు అందరూ జాతర చేయడానికి ఒప్పుకున్న తరువాత జాతరను చేయడం ఆనవాయితీగా వస్తూ ఉంది. జాతర చేయడానికి నిర్ణయించుకున్న తరువాత జాతర రోజుకు ముందు వచ్చే ఆదివారం అమ్మవారికి పొంగళ్లు పెడతారు. అనంతరం బలిజపల్లిలో గంగమ్మ ఎదుట పోతుకు దండ వేసి రాజంపేట పట్టణంలోని పురవీధులతో పాటు తుమ్మల అగ్రహారం, నారపురెడ్డిపల్లి, బలిజపల్లి గ్రామస్తుల ఇళ్ల వద్దకు ఆది, సోమ, మంగళవారాల్లో తీసుకెళతారు. పోతును బుధవారం ఎక్కడా తిప్పకుండా ఉపవాసం పెడతారు. ఇక బుధవారం అర్థరాత్రి నుండి జాతర ఉత్సవాలు మొదలవుతాయి. అమ్మవారిని ముందుగా తయారు చేసుకుంటారు. అమ్మవారిని ఒకవైపు తయారు చేస్తుండగా మరోవైపు జాతర నిర్వాహకులు తుమ్మల అగ్రహారం, నారపురెడ్డిపల్లి, వెళ్ళి ఆ గ్రామస్తులు తీసుకొస్తున్న గండదీయలను మేళతాళాలతో అమ్మవారి గుడివద్దకు తీసుకొస్తారు. అమ్మవారిని మట్టితో తయారుచేసి బంగారు ఆభరణాలతో అలంకరించి పల్లకీలో గురువారం గుడిలోకి తీసుకొస్తారు. గురువారం రాత్రి అమ్మవారిని పోలిమేరల్లోకి తీసుకెళ్ళి ఆక్కడ వదలి రావడంతో జాతర ముగుస్తుంది. బలిజపల్లి గంగమ్మ జాతరను దృష్టిలో ఉంచుకొని రాజంపేట పట్టణం పాత బస్టాండు నుండి ఆర్‌యస్ రోడ్డు బలిజపల్లి వరకు ఒకటిన్నర కిలోమీటర పొడవునా ఉచిత అన్నదాన ఏరా ్పట్లతో పాటు, చలివేంద్రాలు, మజ్జిగ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు వివిధ వ్యాపార సంస్థలు, విద్యా సంస్థలు, స్వచ్ఛంధ సంస్థలు పెద్దఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు.

# గ్రామీణ ప్రాంతాల ప్రజల సమస్యలను పరిష్కరించాలి

ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్, ముత్యాల రామగోవిందరెడ్డి






**బ్రహ్మంగారిమఠం, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో కనీస సమస్యలు పరిష్కరించే దిశగా అధికారులు చొరవ చూపాలని సామాన్య ప్రజలకు అవినీతి లేని పరిపాలన అందించడమే ముఖ్య ఉద్దేశమని ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ముత్యాల రామగోవిందరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీపీ చిలేకాంపల్లె వీరనారాయణ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండల సాధారణ సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో వెంగముని రెడ్డి, తహసిల్దారు దామోదర్ రెడ్డి, ఎంపీటీసీలు, పంచాయతీ సర్పంచులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ వీరనారాయణ రెడ్డి మాట్లాడుతూ వచ్చే వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామీణ ప్రాంతాల ప్రజలకు నీటి ఎద్దడి తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బ్రహ్మగిరి నందు ఏర్పాటు చేసిన రక్షిత మంచినీటి పథకం నుండి 44 గ్రామాలకు ప్రస్తుతం నీటిని అందిస్తున్నామని, త్వరలో మరికొన్ని గ్రామాలకు రక్షిత మంచినీటిని అందించనున్నా మని సంబంధిత శాఖ ఏఈ పేర్కొన్నారు. అనంతరం వ్యవసాయశాఖ ద్వారా రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన వివిధ పథకాలు నేరుగా రైతులకు లభించే విధంగా గ్రామ సచివాలయాల సిబ్బంది ద్వారా తెలియజేస్తామని అన్నారు. అనంతరం విద్యుత్ శాఖ, ఏఈ రవిశంకర్, ఐసీడీఎస్, పంచాయతీరాజ్, వెలుగు, ఇరిగేషన్, పలు ప్రభుత్వ శాఖల అధికారులతో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న సమస్యల పైన చర్చించడం జరిగింది. మండలాభి వృద్ధికి తనవంతుగా జడ్పీ నిధులను కేటాయిస్తామన్నారు.

# సత్యనారాయణ భార్యను పరామర్శించిన వైసీపీ నాయకులు



**బద్వేల్ అర్బన్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త**

మునిసిపాలిటీ పరిధిలోని ఏరియా కన్వీనరు వైఎస్సార్సీపీ ముఖ్య నాయకుడైన సత్య నారాయణ భార్యకు హైదరాబాద్ నగరంలో యాక్సిడెంట్ అయి కాలు వెన్నుపూస సర్జరీ అయినట్లు వైద్యులు తెలిపారు. కాగా సిటీ న్యూరో కేర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వారిని ఈరోజు బద్వేలు నియోజకవర్గం యువ నాయకులు దేవసాని ఆదిత్య రెడ్డి మునిసిపాలిటీ పట్టణ అధ్యక్షులు గుర్రంపాటి సుందర రామిరెడ్డి, జిల్లా కార్యదర్శి తోట నాగేశ్వర రావు, వైఎస్సార్సీపీ నాయకులు పరామర్శించి కోలుకోవాలని ఆకాంక్షించారు.

# నీటి తొట్ల నిర్మాణానికి భూమి పూజ



**చాపాడు. ఏప్రిల్ 2. ప్రభాతవార్త.**

మండలంలోని చిన్నవరదా య పల్లె గ్రామం నందు బుధవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ హామీ పథకంలో భాగంగా నీటి తొట్ల నిర్మాణానికి మండల టిడిపి అధ్యక్షుడు అన్నవరం సుధాకర్ రెడ్డి, ఏపీవో జగదీశ్వర్ రెడ్డిలు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వేసవికాలంలో పశు, పక్షియాధులకు నీటి అవసరాలపై కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఇటువంటి కార్యక్రమం అభినందనీయమన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది, చిన్నవరదా య పల్లె సుధాకర్,గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి



పీలేరులో నిరసన తెలుపుతున్న ఆర్టీసీ ఉద్యోగులు

**పీలేరు ఏప్రిల్ 2 ప్రభాతవార్త :**

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎన్ఎంయుఏ నాయకులు విజ్ఞప్తి చేసుకున్నారు. ఎన్ఎంయుఏ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ బుధవారం అన్నమయ్య జిల్లా కార్యదర్శి పి.యస్.యం రాజు ఆధ్వర్యంలో పీలేరు ఆర్టీసీ ఉద్యోగులు డిపో వద్ద ఎర్ర బ్యాడ్జీలతో రెండు రోజుల నిరసన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 1/2019 సర్క్యులర్ కచ్చితంగా అమలు చేయాలని, నైట్ అవుట్ అలవెన్స్ లను రూ.400లు చేయాలని, హయ్యర్ పెన్షన్ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, లీవ్ ఎన్కాష్ మెంట్ వెంటనే మంజూరు చేయాలని, ఎలక్ట్రికల్ బస్సు లను ప్రభుత్వం లేదా సంస్థ కొనుగోలు చేయాలని, ఈ.హెచ్.స్. విధానానికి బదులుగా పాత వైద్య విధానం అమలు చేయాలని, ఎండి ఇచ్చిన మెమోరాండంలో పెండింగ్ లోని అనేక సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ నాయకులు విపి నాయుడు, డిపో అధ్యక్షులు సివి రమణ, డిపో కార్యదర్శి ఆదినారాయణ, డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ హరినాథ్, అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యశాలలో ఓఆర్ఎస్ కార్నర్ ఏర్పాటు

**సిద్దవటం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:**



సిద్దవటంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఓఆర్ఎస్ కార్నర్‌ను ఏర్పాటు చేశామని వైద్యాధికారి డా.ప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మాట్లాడుతూ ఓఆర్ఎస్ కార్నర్‌లో ఎవరి అనుమతులు లేకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు తీసుకోవచ్చన్నారు. కార్నర్‌లో జింక్ మాత్రలు, వాంతులు, విరోచనాలు మాత్రలు కూడా అందుబాటులో ఉంటాయన్నారు. డైరెక్టర్ ఆఫ్ హెల్త్ ఆదేశాల మేరకు ఆసుపత్రిలోని క్యాజువాలిటీలో అత్యవసరంగా 4 బెడ్లను వడదెబ్బ తగిలిన వారికి కేటాయించామన్నారు. వడదెబ్బ లక్షణాలు నీరసంగా ఉండడం, అలసట, తలనొప్పి, వాంతులు, నోరు ఎండిపోవడం, ఎక్కువగా కళ్లు తిరగడం, స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. వైద్యశాల సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా ఎక్కువగా మంచినీరు తీసుకోవాలని ఆయన అన్నారు.

# ట్రాఫిక్ నియమాలపై అవగాహణ





**దువ్వూరు, ఏప్రిల్ 02, ప్రభాతవార్త:**

దువ్వూరు మండలంలో జాతీయ రహదారిపై ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నందున వాటిని నిరోదించేందుకు గాను జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఎస్ఐ వినోద్‌కుమార్ తెలిపారు. జాతీయ రహదారి వెంబడి ట్రాఫిక్ నియమాలపై డ్రైవర్లకు అవగాహణ కల్పించేందుకు ఫ్లెక్సీలు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. మండల పరిధిలో జాతీయ రహదారి 35కిలోమీటర్లు ఉన్నందున ఎక్కువగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉండగా వాటిని నిరోధించేందుకు పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జాతీయ రహదారి వెంట అవగాహణ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే చింతకుంట బైపాస్, దువ్వూరు బైపాస్, జిల్లెల్ల, బయనపల్లె మెట్ట, గుడిపాడ్ బైపాస్‌లలో ఈ ఫ్లెక్సీలను ఏర్పటుచేశారు. ఈ ఫ్లెక్సీల ద్వారా వాహణదారులకు ట్రాఫిక్ నియమాలపైన అవగాహణ కల్పించడంతో పాటు ప్రమాదాలు తగ్గించే అవకాశం ఉందన్నారు. ప్రజల భద్రత కోసం పోలీసులు నిరంతర కృషి చేస్తున్నారని వాహణదారులు రహదారి నియమాలు ఖచ్చితంగా పాటించాలన్నారు.

# తులసి రెడ్డిని కలిసిన నాయకులు

**వేంపల్లి. ఏప్రిల్ 2. ప్రభాతవార్త.**



పీలేరు, మదన పల్లి, రాయచోటికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీయుతులు సోమశేఖర్ రెడ్డి,సింగం రామకృష్ణా రెడ్డి,చెన్న కృష్ణ బుధవారం వేంపల్లిలో రాజ్యసభ మాజీసభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిది ఎన్ తులసిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఆ నియోజక వర్గాలలో వున్న ప్రజా సమస్యల గురించి,రాజకీయ పరిస్థితుల గురించి తులసిరెడ్డి వారిని అడిగి తెలుసుకున్నారు. వైకాపా, టిడిపిలు రాష్టానికి రాహు కేతువులుగా దాపురించాయని, దొందూ దొందే అని తులసిరెడ్డి అన్నారు. రాష్ట్ర పరిస్థితి పెనం మీద నుండి నిప్పుల పొయ్యిలో పడ్డట్టు తయారైందని ఎద్దేవా చేశారు.

# సంపదను సృష్టించడం నాయకుడి లక్షణం



**ప్రొద్దుటూరు ఏప్రిల్ 2 ప్రభాతవార్త :**

సంపదను సృష్టించడం నాయకుడి ప్రధాన లక్ష్యం అని, తన సొంత ప్రాంతాన్ని చక్కబెడితే రాష్ట్రాన్ని అభివృద్ధి చేసినట్లే నని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ అభివర్ణించారు. బుధవారం ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కానపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవన సముదాయాన్ని సర్పంచ్ కొమిరెడ్డి శివ చంద్రారెడ్డి తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముందుగా గ్రామ సచివాలయ భవనానికి జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి ప్రారంభోత్సవం చేయగా, భారత్ నిర్మాణ్ సేవా కేంద్రం, గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవనాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డితో కలిసి మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రారంభించారు. అనంతరం రైతు సేవాకేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ పల్లెసీమల ప్రగతికి గ్రామ సచివాలయాలే ఆయువు పట్టు అన్నారు. రాష్ట్రంలో ముందుగా సంపదను సృష్టించేందుకు చర్యలు తీసుకోవడం నాయకుడి ప్రధాన లక్ష్యం అన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పరంగా తన వంతు సహకారాన్ని అందించడంలో ఎప్పుడూ ముందుంటామన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ప్రజలకు అన్ని రకాల ప్రభుత్వ సంక్షేమ పథకాలను సంతృప్తికరంగా అందిస్తోందన్నారు. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ సచివాలయాలు రాష్ట్రాభివృద్ధికి ప్రమాణికాలుగా నిలిచాయన్నారు. ఎమ్మెల్యేలు, వరదరాజులరెడ్డి ఆదినారాయణ రెడ్డిలు మాట్లాడుతూ సమాజంలోని వివిధ వర్గాలు, మేధావులు, నిపుణులు, ప్రజలు తమ సహకారాలు అందించి ప్రొద్దుటూరు నియోజకవర్గాన్ని పేదరహితం చేయాలని కోరారు. పేదరిక స్థాయిని తగ్గిస్తూ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి మన పరిధిలో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ సమాజ శ్రేయస్సుకు దోహదపడాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచులు సంఘం అధ్యక్షులు, కొత్తపల్లె పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, తెదేపా నాయకులు ముక్తియర్, జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ, ప్రొద్దుటూరు డిఎస్పీ భావన, డిఎంహెచ్ఓ డా. నాగరాజు, స్థానిక తహసీల్దార్ గంగయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధిలో కూలీల సంఖ్యను పెంచాలి

**దువ్వూరు, ఏప్రిల్ 02, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని 23గ్రామ పంచాయతీలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా కూలీల సంఖ్యను పెంచాలని ఎంపీడీఓ రామకృష్ణ, ఏపీఓ లక్ష్మి నారాయణలు అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధి హామీ పనులపై సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం 1600మంది మాత్రమే పనిచేసుస్తున్నారని ఈ సంఖ్యను 3వేలకు పెంచాలన్నారు. ఏప్రిల్ 1వ తేది నుండి ఉపాధి హామీలో పనిచేసే కూలీలకు 307రూపాయలకు వేతనం పెంచారని దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే ఉపాధి హామీ రికార్డులను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. వేసవి కాలంలో పశువులకు నీరు అందుబాటులో ఉండేందుకు గాను నీటి తొట్టులు ఏర్పాటుచేసేందుకు పనులు మంజూరు అయ్యాయని వాటిని క్షేత్రస్థాయి సిబ్బంది, పశువులకు అందుబాటులో ఉండే విధంగా నిర్మించాలని తెలిపారు. ఈ సమీక్షలో ఈసి ప్రియాంక, సిబ్బంది పాల్గొన్నారు.

# టీడీపీ, వైసీపీ పార్టీలు రాష్టానికి రాహు, కేతువులు

**వేంపల్లి, ఏప్రిల్ 02 (ప్రభాతవార్త):**



టీడీపీ, వైసీపీ పార్టీలు రాష్టానికి రాహు, కేతువులా తయారయ్యాయని తులసిరెడ్డి మండి పడ్డారు. బుధవారం పీలేరు, మదనపల్లి, రాయచోటికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు సోమశేఖర్ రెడ్డి, సింగం రామకృష్ణా రెడ్డి,చెన్న కృష్ణ వేంపల్లిలో తులసి రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఆ నియోజక వర్గాలలో వున్న ప్రజా సమస్యల గురించి, రాజకీయ పరిస్థితుల గురించి తులసిరెడ్డి కి వివరించారు. అనంతరం తులసి రెడ్డి మాట్లాడుతూ వైకాపా, టిడిపి లు రాష్టానికి రాహు కేతువులుగా దాపురించాయని, దొందూ దొందే అని తులసి రెడ్డి మండిపడ్డారు. నిరుద్యోగ భృతి ఇవ్వకుండా కూటమి ప్రభుత్వం యువతను నమ్మించి మోసగించిందని, తల్లికి వందనం ఇంతవరకు అమలు కాకపోవడం శోచనీయమన్నారు .ఆన్న దాత సుఖీ భవ పథకం ఆన్న దాత దుఃఖి భవ పథకం గా తయారయింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఊసే లేదు.ఆడ బిడ్డ నిధి పథకం అడ్రస్ లేదు. యస్సీ, ఎస్టీ, బీసీ,ముస్లిం మైనారిటీలకు 50 ఏళ్లకే పెన్షన్ మాటే మరిచింది. వైకాపా ప్రభుత్వం కంటే ఎక్కువ అప్పు చేస్తోంది. విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో 15485 కోట్ల రూపాయల అదనపు భారం మోపిందని విమర్శించారు. ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని అన్నారు. నిరాశా నిస్పృహలకు లోనూ కాకుండా రెట్టించిన ఉత్సాహంతో కాంగ్రెస్ శ్రేణులు ముందుకు సాగాలని తులసి రెడ్డి పిలుపు నిచ్చారు.

# మాదిగల పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ

తనను సన్మానించిన విషయం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తా మంత్రి సత్య కుమార్

**ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :**

ఎస్సీ వర్గీకరణ ఎన్నో సంవత్సరాల పోరాట ఫలితమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. బుధవారం స్థానిక పట్టాబిరామ మండీ కాంప్లెక్స్ వీధిలోని ఓ ప్రవేట్ కాంప్లెక్స్ లో ఎమ్మార్పీఎస్, విహెచ్ పిఎస్, ఎంఎస్ఎఫ్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో మంత్రి సత్య కుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్, విహెచ్ పిఎస్, ఎంఎస్ఎఫ్, అనుబంధ సంఘాలు విహెచ్ పిఎస్ నాయకులు గురిజాల రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా మంద కృష్ణ మాదిగ చేస్తున్న పోరాటాల ఫలితంగా నేడు ఎన్డీయే ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ ను ఆమోదించిందని గుర్తు చేశారు. ప్రస్తుతం వీరి ఆదరణ తనకు ఎనలేనిదన్నారు. ఈ విషయాన్ని తాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తానని వివరించారు. భవిష్యత్తులో కూడా వికలాంగుల, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఎల్లయ్య మాదిగ, కత్తి ఓబులేసు, శివ, గడ్డం నరసింహులు, తదితర సంఘాలు నాయకులు పాల్గొన్నారు.

